ఇంటర్‌లో పెరిగిన ఉత్తీర్ణత



- ఖమ్మం జిల్లాలో ప్రథమ సంవత్సరంలో 71.15శాతం, ద్వితీయంలో 77.60 శాతం..
- రాష్ట్రంలో మూడు, ఐదు స్థానాలు కైవసం
- గడిచిన ఐదేళ్లలో ఈ యేడాదే అత్యధికం
- భద్రాద్రి జిల్లాలో ఫస్టియర్‌లో 62.44శాతం సెకండియర్‌లో 72.43శాతం
- రాష్ట్రంలో పది, తొమ్మిది స్థానాలు కైవసం
- ఎప్పటిలాగే ఈ యేడాది బాలికలదే పై చేయి

ఖమ్మం/ కొత్తగూడెం అర్బన్, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి): ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో ఉమ్మడి జిల్లా విద్యార్థులు సత్తా చాటారు. మెరుగైన ఉత్తీర్ణత సాధించి రాష్ట్రస్థాయిలో ఖ్యాతిని ఇనుమడింపజేశా రు. ఖమ్మం జిల్లాలో ప్రథమ సంవత్సరం ఫలితాల్లో ఉత్తీర్ణత శాతంలో జనరల్ కేటగిరీలో రాష్ట్రంలో తృతీయస్థానంలో నిలవగా, ద్వితీయ సంవత్సర ఫలితాల్లో ఐదోస్థానంలో నిలిచింది. ప్రథమ సంవత్సరం జనరల్ కేటగిరిలో మొత్తం 15,584 మంది విద్యార్థులకుగాను 11,088 (71.15 శాతం)మంది ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరంలో మొత్తం 14,876 మంది విద్యార్థులకుగాను 11,557(77.60 శాతం)మంది ఉత్తీర్ణత సాధించారు. ఒకేషనల్ కోర్సులలో ప్రథమ సంవత్సరంలో 2,253 మంది (మిగతా 6వ పేజీలో)

బాబోయ్ .. ఎండలు!



- మండుతున్న భానుడు , జోరుగా వడగాలులు
- సూర్యప్రతాపంతో జనం పరేషాన్
- ఎర్రుపాలెం, అశ్వాపురంలో అత్యధికంగా 42.9డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు
- మే నెలలో మరింత తీవ్రం కానున్న ఎండలు

ఖమ్మం, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతిప్రతినిధి): వేసవికాలం రోహిణి కార్తె రాకముందే భానుడు ప్రతాపం చూపిస్తున్నాడు మండే ఎండలతో జనం తల్లడిల్లుతున్నారు. మే నెల,రాకముందే జిల్లాలో ఎండలు భగ్గుమంటున్నాయి. ఇటీవల అకాలవర్షాలతో కొంత వాతావరణం చల్లబడినట్టు కనిపించినా వర్షాలు తగ్గిన తర్వాత గత రెండురోజులుగా ఉబ్బతో కూడిన ఎండలు ఇబ్బందిపెట్టగా మంగళవారం ఉమ్మడి జిల్లాలో భానుడు ప్రతాపం చూపించాడు వడగాల్పులతో (మిగతా 6వ పేజీలో)

సివిల్స్‌లో చరణ్ సత్తా



- జాతీయ స్థాయిలో 231వ ర్యాంకు కైవసం
- ఏడాదికి రూ.36లక్షల వేతనం వదులుకొని సివిల్స్ వైపు..

చింతకాని, ఏప్రిల్ 22(ఆంధ్రజ్యోతి): ఏడాదికి రూ.36లక్షల వేతనం వదులుకొని ఓ యువకుడు సివిల్స్‌లో ర్యాంకు సాధించటమే లక్ష్యం పెట్టుకొని రెండో ప్రయత్నంలోనే సివిల్స్‌లో 231వ ర్యాంకు సాధించాడు. ఖమ్మం జిల్లా చింతకాని మండలం మత్కేపల్లి గ్రామానికి చెందిన నర్సంశెట్టి హరినాథ్‌బాబు, నాగమణి దంపతుల రెండో కుమారుడు చరణ్ ఐఐటీ ముంబైలో ఇంజనీరింగ్ పూర్తి చేసి ఓ పెద్ద ప్రైవేట్ కంపెనీలో ఏడాదికి రూ.36లక్షల వేతనంతో ఉద్యోగం సాధించాడు. అయితే చిన్ననాటి నుంచి ప్రజాసేవ చేయాలనే సంకల్పంతో ఉన్న చరణ్ రూ.36లక్షల వేతనాన్ని వదులుకొని సివిల్స్‌వైపు వెళ్లాడు. ఎటువంటి కోచింగ్ తీసుకోకుండా స్వతహాగా చదువుతూ రెండో ప్రయత్నంలో 231వ ర్యాంకు సాధించి ఐఏఎస్‌కు అర్హత పొందాడు. చరణ్ తండ్రి హరినాథ్‌బాబు ఓ ప్రైవేట్ కంపెనీలో ఇంజనీర్‌గా, తల్లి నాగమణి ప్రభుత్వ ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్నారు. సివిల్స్‌లో 231వ ర్యాంకు సాధించిన చరణ్‌ను తల్లిదండ్రులు, గ్రామస్థులు అభినందించారు.

ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి



ధాన్యంలో తేమశాతాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

- ఖమ్మం కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్
- మేడేపల్లిలో కొనుగోలు కేంద్రాల తనిఖీ

ముదిగొండ, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ఏర్పాటుచేస్తున్న కొనుగోలు కేంద్రాల్లో అలసత్వం వహించకుండా రైతులు తెచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ముదిగొండ మండలం మేడేపల్లిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన తనిఖీ చేశారు. మిల్లర్లు కాలయాపన చేస్తూ రైతులను ఇబ్బంది పెట్టొద్దని అలా చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యాన్ని 24గంటల్లో (మిగతా 6వ పేజీలో)

గంజాయి చాక్లెట్ల అమ్మకం



- నిందితుడితో పాటు 26 ప్యాకెట్ల స్వాధీనం 6
- గుర్రాలపాడులో కలకలం

నేడు మంత్రి పొంగులేటి పర్యటన



ఖమ్మం కలెక్టరేట్, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి బుధవారం జిల్లాలో పర్యటించనున్నారు. ఆయన సాయం త్రం 5.30గంటలకు హస్నాబాద్ వెళ్లి అక్కడ సైడ్‌డ్రెయిన్లకు శంకుస్థాపన చేస్తారు. 6గంటలకు ఏలువారి గూడెంలో గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తారు. 7గంటలకు ఖమ్మంలో తన ఇంటికి వచ్చి రాత్రి 7.45కి ఎస్సార్ గార్డెన్స్‌లో ఓ వివాహ వేడుకకు హాజరవుతారు. 8.45కి చిన్నకోరుకొండి వెళ్లి అక్కడ ఓ ప్రైవేటు కార్యక్రమంలో పాల్గొంటారు. రాత్రి 10గంటలకు ఇంటికి చేరుకుంటారు.

కార్పొరేషన్‌గా కొత్తగూడెం

- గెజిట్ జారీ చేసిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ 6

న్యూ విజన్ విజయ దుందుభి

ఖమ్మం ఖానాపురంహవేలి, ఏప్రిల్ 22(ఆంధ్రజ్యోతి): మంగళవారం విడుదలైన ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సర పరీక్షా ఫలితాలలో నగరంలోని న్యూ విజన్ జూనియర్ కళాశాల మరోసారి విజయ దుందుభిని మ్రోగించి, రాష్ట్రస్థాయి టాప్ మార్కులు



విద్యార్థులతో కళాశాల యాజమాన్యం

సాధించి , ఐ.ఐ.టి, మెయిన్స్ అడ్వాన్స్ నీట్ వంటి జాతీయ పోటీ పరీక్షలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ఇంటర్మీడియట్ ఫలితాలలో కూడా తమ ఆధిపత్యాన్ని సాధించిందని న్యూ విజన్ విద్యాసంస్థల చైర్మన్ సి. హెచ్.జి.కె. ప్రసాద్ తెలిపారు. జూనియర్ ఎంపి.సి. విభాగం నుంచి 470 మార్కులకు గాను కె. నెహశ్రీ 468, ఎస్. సిరినంజన 467, డి. శ్రీ జయదీప్ కుమార్ , సిహెచ్. ఆదిత్య శ్రీవాత్సవ, కె. రూపిక, జి. రిషిక్ తేజ, బి. శ్రీకరణ్, ఎండి. అస్లాం హంజా, టి. మన్విత తేజు, ఆర్. సిరి చందన, ఎం. గీతికలు 467 మార్కులు సాధించారు. బైపీసీ నుంచి 75 మంది విద్యార్థులు 440 మార్కులకు ఎండి. ఇనాన్ 436, టి. గోయతి 435, కె. గుణశేషు 434, బి. శవాంక్ 434 వంటి మార్కులు సాధించారని తెలిపారు. సీనియర్ ఎంపీసీ విభాగం నుంచి 500ల మంది విద్యార్థులకు గాను 1000 మార్కులకు జి.లలనిక993, జి. రిషిత 993, సిహెచ్ నిషిత 993, ఈ. వేద సంహిత 993, బైపీసీ నుంచి రూపశ్రీ 993, ఆర్ శీతల్ 992, పి. సంహిత 991 వంటటి అత్యుత్త మ మార్కులు సాధించారని తెలిపారు.

రాష్ట్రస్థాయి మొదటి 10 టాప్ మార్కుల్లో జూనియర్ ఎమ్.పి.సి. విభాగం నుంచి 63 మంది విద్యార్థులు, జూనియర్ బై.పి.సి. విభాగం నుంచి 16 మంది విద్యార్థులు, సీనియర్ ఎమ్.పి.సి. విభాగం నుంచి 49 మంది విద్యార్థులు, సీనియర్ బై.పి.సి. విభాగం నుంచి 20 మంది విద్యార్థులు ఉన్నారని తెలిపారు. పరీక్షకు హాజరైన విద్యార్థులలో సీనియర్ ఎంపీసీ, బైపీసీ విభాగం నుంచి ఎక్కువ మంది విద్యార్థులు 980 మార్కులు పైగా సాధించారని, అదే విధంగా జూనియర్ ఎం.పి.సి. విభాగం నుంచి 460 మందికి, జూనియర్ బై.పి.సి. విభాగంలో 430 మార్కులు పైగా సాధించటం జరిగినదని తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను న్యూ విజన్ విద్యాసంస్థల చైర్మన్ సి.హెచ్.జి.కె. ప్రసాద్, అకడమిక్ డైరెక్టర్ సి.హెచ్. కార్తిక్, డైరక్టర్ గోపిచందులు అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బ్రహ్మచారి, శ్రీనివాసరావు అధ్యాపకబృందం పాల్గొని అభినందించారు.

ఇంటర్ ఫలితాలలో కృష్ణవేణి హవా



విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు

ఖమ్మం ఖానాపురంహవేలి, ఏప్రిల్ 22(ఆంధ్రజ్యోతి): ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సర పరీక్ష ఫలితాలలో వరంగల్‌లో కృష్ణవేణి జూనియర్ కళాశాల విద్యార్థులు మార్కుల ప్రభంజనం సృష్టించారని కళాశాల డైరెక్టర్లు గొల్లపూడి జగదీష్, మాచవరపు కోటేశ్వరరావు, యార్లగడ్డ వెంకటేశ్వరావులు తెలిపారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో కె. హాసిని 994, ఎ. ప్రింటిక 993, సాయిసంజన, వై. స్ఫూర్తి 993, టి. చందాన 991ఎస్. సంతోష్‌రెడ్డి 991వంటి మార్కులు సాధించారని తెలిపారు. బైపీసీ విభాగంలో బి. జ్యోత్స్న 994, కె. నవ్యశ్రీ 988 మార్కులు సాధించారని తెలిపారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో ఆర్. భువనకృతి 468, బి.పవిత్ర 468, ఇ.హర్షిత్ 467, ఎం. వెంకటేశ్వర్లు, ఎం. సాయిసాత్విక, వి.రాజిలక్ష్మి, వి. ఎస్.ఎస్ లక్ష్మి, వి.గణేష్, సిహెచ్. సౌమ్యశ్రీ, పి. హర్షవర్ధన్‌లు 467 మార్కులు సాధించారని తెలిపారు. బైపీసీ విభాగంలో జి. ప్రహర్ష 437, ఎన్. కరణశ్రీ 437, సీహెచ్. ఇందిరా 436, కె.అఖిల్ సాయి 436, ఎండి.ఆయేషా 436, వంటి మార్కులు సాధించారని తెలిపారు. ఎంఈసీ విభాగంలో ఈ. సహస్రలీల 491, సీఈసీలో ఎం.వర్ష 483 మార్కులు సాధించారని తెలిపారు. సమష్టి కృషితోనే రాష్ట్ర స్థాయి మార్కులు సాధించామని తెలిపారు. అనంతరం విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గుర్రం రామచంద్రయ్య, డీన్ ఏలూరి వంశీ, ఏవో నిరంజన్‌కుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.

శ్రీచైతన్య ఫలితాల రికార్డ్



విద్యార్థులతో కళాశాల యాజమాన్యం

ఖమ్మం ఖానాపురంహవేలి, ఏప్రిల్ 22(ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్రప్రభుత్వం మంగళవారం విడుదల చేసిన ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సర పరీక్ష ఫలితాలలో నగరంలోని శ్రీచైతన్య జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ స్థాయి మార్కులు సాధించారని విద్యా సంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్యలు తెలిపారు. సీనియర్ ఇంటర్‌లో ఎంపీసీ విభాగంలో కె. మణి కీర్తి 994, ఎస్. సాకేత్ 994, కె. సాయి రూప 994, ఎ. సాయితేజ, వి. భార్గవి, ఇ. కీర్తి, కె. తేజశ్రీఎస్. వినీల 993, ఎండి. సునైనా తబాస్సుమ, పి. హరిణి 992, ఏ. జ్యోత్స్నా, ఎం మనీషా 991, వై. కావ్య 990, కె. సాయి జశ్వంత్, ఎండి. శిఫా, వి. లియోరా, వి. ప్రియాంక, కె. కీర్తన, కె. హసిని 988 మార్కులు సాధించారని తెలిపారు. జూనియర్ ఎంపీసీలో టి.నాగతేజ, ఎం. నాగ హస్మిని, పి. మోక్షిత, ఎస్. నాగ స్వాతి, జి. భావన, బి. వర్షిత, జీరా మేహక్ 468 మార్కులు సాధించారని తెలిపారు. జూనియర్ బైపీసీలో కె. జ్యోస్నా438, జి. ధరహాసిని , బి. స్వేత, జి. విజయాంజలి, ఎస్. హర్షిత 437, ఎన్. ఆకాంక్ష, బి. అపూర్వ, జి. జాన్ విశిష్ట, డి. మిన్ని అక్షయ, బి. తేజస్విని, జి. రామ తులసి, వి. ప్రసన్నలు 436, జూనియర్ ఎంఈసీలో ఎస్. వల్లి వాగ్దేవి 492, ఎండి. ఆయేసా కషఫ్ 491 వంటి అత్యుత్తమ మార్కులు సాధించారని తెలిపారు. జూనియర్ ఎంపీసీలో 406 మంది 467 కు పైగా మార్కులు, జూనియర్ బైపీసీలో 44 మందికి 430 కి పైగా మార్కులు, సీనియర్ ఎంపీసీలో 235 మందికి 980కి పైగా మార్కులు, జీనియర్ బైపీసీలో 28 మందికి 980కి పైగా మార్కులు సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులపై నిరంతర పర్యవేక్షణ వలన అ త్యుత్తమ మార్కులు సాధించామని అన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ బి. సాయిగీతిక, డిజిఎంలు, ఎజీఎంలు సిహెచ్ బ్రహ్మం పాల్గొన్నారు.

హార్వెస్ట్‌కు ఉన్నత శ్రేణి ఫలితాలు



విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల యాజమాన్యం

ఖమ్మం ఖానాపురంహవేలి, ఏప్రిల్ 22(ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్రప్రభుత్వం మంగళవారం విడుదల చేసిన ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సర పరీక్ష ఫలితాలలో హార్వెస్ట్ విద్యార్థులు అగ్రశ్రేణి ఫలితాలు సాధించినట్టు హార్వెస్ట్ జూనియర్ కళాశాల యాజమాన్యం తెలిపారు. 2024-25 విద్యాసంవత్సరానికిగానూ తమ కళాశాల నుంచి మొదటి సంవత్సర విద్యార్థులు 133 మంది, ద్వితీయ సంవత్సర విద్యార్థులు 102మంది పరీక్షకు హాజరయ్యారన్నారు.ఇంటర్ ప్రథమ సంవత్సరం ఫలితాలలో ఎంపీసీ నుంచి ఎ శ్రీకళ 467, ఎ యామిని 466, జి. ప్రణతి 466, ఎం. సిరి శాన్వి 466, కె. రుచిత 466, జి. కౌసల్య 465, జి. పూజిత 465, జి. నమిత్ 464, ఓ. అభిరామ చరణ్ 464, అత్యున్నత మార్కులు సాధించినట్లు తెలిపారు. గణితం 1ఎలో 19 మంది, గణితం 1బిలో 38 మంది, భౌతిక శాస్త్రంలో 40 మంది రసాయశాస్త్రంలో 16 మంది విద్యార్థులు నూరు శాతం మార్కులు సాధించారని తెలిపారు. ద్వితియ సంవత్సరం ఎంపిసీ గ్రూప్ నుంచి సీహెచ్. నిఖిల్ , సీహెచ్. నివేదిత, పి. హారిణి 990, పి. వెంకట కౌషిక్ 985, సీహెచ్. జీవన తేజశ్రీ 984, కె. భవన్ 984, ఎన్. జాహ్నవి రెడ్డి 981, ఎ. స్రవిష్ట చౌదరి 980 వంటి అత్యుత్తమ మార్కులు సాధించారని తెలిపారు. ద్వితీయ సంవత్సరంలో గణితం 2ఏ లో-30 మంది, గణితం 2బి లో- 10 మంది, వందశాతం మార్కులు, భౌతిక శాస్త్రంలో 25 మంది వందశాతం మార్కులు, రసాయన శాస్త్రంలో 12 మంది వందశాతం మార్కులు సాధించారన్నారు. మంగళవారం కళాశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల కరస్పాడెంట్ పి.రవిమారుత్, ప్రిన్సిపల్ ఆర్. పార్వతీరెడ్డిలు విద్యార్థులను అభినందించి, భవిష్యత్లో మరిన్ని విజయాలు సాధించాలని సూచించారు.

ఇంటర్ ఫలితాల్లో స్టెమ్‌స్పార్క్ ప్రభంజనం

ఖమ్మం ఖానాపురంహవేలి, ఏప్రిల్ 22(ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్రప్రభుత్వం మంగళవారం విడుదల చేసిన ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సర పరీక్ష ఫలితాలలో నగరంలోని స్టెమ్‌స్పార్క్ జూనియర్ కళాశాల విద్యార్థులు మార్కుల ప్రభంజనం సృష్టించారని కళాశాల డైరెక్టర్ శ్రీధర్ రావు, కృష్ణవేణిలు తెలిపారు. స్థాపించిన మొదటి సంవత్సరంలోనే అత్యుత్తమ ఫలితాలు సాధించటం జరిగిందని అన్నారు. కళాశాలకు చెందిన ఎ. హర్షిత 467, సిహెచ్. హిమజ 466, పి. నాగ సాయి అనిరుద్ వర్మ 466, జి. గాయత్రి 465, వై. శ్రీరామ్ 465, యన్. సిహెచ్. సుషాంక్ 465, బి. బ్రాహ్మని464, వంటటి అత్యుత్తమ మార్కులతో ప్రతిభ చూపారని తెలిపారు. 450కి పైగా 75 మంది, 30 మందికి 425కు పైగా, 57 మంది విద్యార్థులకు 400ల మార్కులకు పైగా సాధించారని తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సామాన్య విద్యార్థులు కూడా అసమాన్య ఫలితాలు సాధించగలిగేలా కృషి చేస్తున్నామని అన్నారు. రానున్న అడ్వాన్స్, ఎప్‌సెట్, వంటటి పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధిస్తామని అన్నారు. అనంతరం విద్యార్థులను అభినందించారు.



విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల యాజమాన్యం

రెజొనెన్స్ విజయకేతనం



ఖమ్మం ఖానాపురంహవేలి, ఏప్రిల్ 22(ఆంధ్రజ్యోతి): ఇంటర్ ఫలితాల్లో స్టేట్ ర్యాంకులతో పాటు రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానాలలో రెజొనెన్స్ కళాశాల విద్యార్థులు నిలిచారని రెజొనెన్స్ కళాశాల డైరెక్టర్స్ ఆర్.వి. నాగేంద్ర కుమార్, కె.శ్రీధర్‌రావులు తెలిపారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీ. విభాగంలో 470 మార్కులకుగాను డి. హారిక 466, ఇ. తిరుపమ్మ, వి. తన్మయి, ఇ. సరెగమ, వీవీఎస్. వర్షిత, ఎ. వర్షిణి, ఎం. విగ్నేష్, సేక్ అనీఫా, ఎల్. రామోహన్ రెడ్డి, ఎం. మన్విత శ్రీ, ఎం. భవ్యశ్రీ, ఎన్. వివేక్, బి. చరిష్మాలు 465 మార్కులు సాధించారు. 460కి పైగా 102 మంది విద్యార్థులు, 400లకు పైగా మార్కులు సాధించిన వారు 406 మంది. ప్రథమ సంవత్సరం బైపీసీ విభాగంలో కె. హారిక 436, జి. నిస్సి డెనీల, కె. అదితి 434, బి. దావ్యశ్రీ 432, సిహెచ్ ధన్యత 430, ఎం. ధరణి 428, షేక్. ఫర్హీన్ 427, కె.శ్రీకళ 425, కె. వర్షిత 422 వంటి మార్కులతో పాటు 31 మంది 400ల మార్కులకు పైగా సాధించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో ఎం. ప్రేమ్ సాయి, బి. నిహారిక 992, ఎ.లహరి 991, రోహిని 991, చరిష్మా 990, స్వామి సాయి కీర్తన్ 990, తోపాటు 169 మంది 950కి పైగా మార్కులు సాధించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం బైపీసీ విభాగంలో ఎన్. జాహ్నవి 989, ఎ. జాహ్నవి 981, డి. ఉషాశ్రీ 980, టి. హాసిని 973, సీహెచ్. మణికంట 972 సాధించారు. రెజొనెన్స్ విద్యాసంస్థల డైరెక్టర్లు ఆర్.వి. నాగేంద్రకుమార్ కె.శ్రీధర్‌రావులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెజొనెన్స్ కళాశాల ప్రిన్సిపాల్స్ వి. సతీష్, బాస్కర్ రెడ్డి, శాంతి పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాలలో సీవీ రామన్ జయకేతనం



ఖమ్మం ఖానాపురంహవేలి, ఏప్రిల్ 22(ఆంధ్రజ్యోతి): ఇంటర్ ఫలితాలలో నగరంలోని సీవీ రామన్ జూనియర్ కళాశాల విద్యార్థులు జయకేతనం ఎగురవేశారని కళా శాల యాజమాన్యం ఆళ్ళ రవికుమార్, పావనిలు తెలిపారు. ఎంపీసీలో కళాశాలకు చెందిన ఆర్. భావన సాయిశ్రీ 993, డి. తరుణ్ కుమార్ 980, ఎం. దివ్య 971, బైపీసీలో ఎస్కే సన 991, బి. మానస 991. సీఈసీలో ఎస్. త్రివేణి 916. ప్రథమ సం వత్సరంలో ఆర్ చరణ్ చందు 462, జీ. లక్ష్మీ భవిత 462, బైపీసీలో మనస్వీని 436, బి. సహ శ్రి సెన్ 430, వర్షిత చౌదరి 422, సీఈ సీలో కిరణ్మయి469 వంటి అత్యుత్తమ మార్కులు సాధించారని తెలిపారు. ప్రిన్సిపాల్ కే. నరసింహారావు, అధ్యాపకులు విద్యార్థులను అభినందించారు.

వడదెబ్బతో వృద్ధుడి మృతి

తల్లాడ, ఏప్రిల్22(ఆంధ్రజ్యోతి): వడదెబ్బకు గురై వృద్ధుడు మృతి చెందిన సంఘటన మంగళవారం మండలంలో జరిగింది. మల్లవరం గ్రామానికి చెందిన మేడి ఎర్ర ముత్తయ్య (76) అనే వృద్ధుడు మృతి చెందాడు. ముత్తయ్య కోత దశలో ఉన్న దాళ్వావరిపైరు వద్దకు వెళ్లి వడదెబ్బకు గురై సోమవారం రాత్రి అస్వస్థతకు గురయ్యాడు. అపస్మారక స్థితిలో ఉన్న ముత్తయ్యను కుటుంబసభ్యులు తల్లాడలోని ప్రైవేటు ఆస్పత్రికి చేర్చినప్పటికీ ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందాడు. ముత్తయ్యకు భార్య, ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలున్నారు.



ముత్తయ్య(ఫైల్)

బాబోయ్.. ఎండలు!

(5వ పేజీ తరువాయి)

ఉష్ణోగ్రత పెరగడంతో ప్రజలు తీవ్ర ఇబ్బదులకు గురయ్యారు. ఒకవైపు ఉబ్బతో ఎండ, మరోవైపు వడగాల్పులు,మండే ఎండల్లో తిరుగుతున్నప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఇప్పటి వరకు 40డిగ్రీలకు తక్కువగా ఉన్న ఉష్ణోగ్రత ఒక్కసారిగా వడగాల్పులతో 42డిగ్రీలు దాటింది. రాబోయే వారంరోజుల్లో 43నుంచి 44డిగ్రీల వరకు నమోదయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయి. మండే ఎండలను దృష్టిలో పెట్టుకుని ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం కనిపిస్తుంది.

మంగళవారం ఎర్రుపాలెం, అశ్వాపురంలో అత్యధికంగా 42.9డిగ్రీలు, ముదిగొండ మండలం ఖానాపురంలో 42.8, నేలకొండపల్లి మండల కేంద్రంలో 42.8, ముదిగొండ మండలం పమ్మి, కామేపల్లి మండలం లింగాలలో 42.7, సింగరేణి మండల కేంద్రంలో 42.7, వైరాలో 42.5, ఖమ్మం నగరంలో 42.4 మధిర, వేంసూరులో 42.3, తిరుమలాయపాలెం మండలం బచ్చోడులో 42.1, చింతకానిలో 41.8, పెనుబల్లి 41.3, కూసుమంచిలో 41.0, సత్తుపల్లి మండలం గంగారంలో 40.9, కొణిజర్ల మండలం పెద్దగోపతిలో 40.8, తల్లాడ, రఘునాధపాలెం 40.2, చొప్పున ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. జిల్లాలో ఎక్కువ మండలాల్లో 40డిగ్రీలపైగా ఉష్ణోగ్రత నమోదుకాగా మిగిలిన మండలాల్లో 39డిగ్రీల వరకు నమోదయింది. కాగా ఉదయం పూటనుంచే కొన్నిచోట్ల ఎండలు తీవ్రంగా ఉండడంతో 30నుంచి35డిగ్రీల వరకు పలు మండలాల్లో ఉష్ణోగ్రత నమోదయింది.

భద్రాద్రి కొత్తగూడెంజిల్లాలో అశ్వాపురంలో 42.9 డిగ్రీలు, కరకగూడెంలో 42.7, పాల్వంచలో 42.6, భద్రాచలంలో 42.5, కొత్తగూడెంలో 42.0, లక్ష్మీదేవిపల్లిలో 42.0, సుజాతనగర్, చుంచుపల్లి 41,7, దుమ్ముగూడెం 41.1, గుండాల 41.1, మణుగూరు 41.9 ఉష్ణోగ్రత నమోదయింది. మిగిలిన మండలాల్లో 39నుంచి 40డిగ్రీల పైగా నమోదయింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉదయం నంచి రాత్రి 8గంటల వరకు వడగాల్పుల ప్రభావం ఉంది ఎండలతో బస్సు రైలు ప్రయాణీకులతో పాటు ఉపాధి, వ్యవసాయకూలీలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. మధ్యాహ్నం వేళ ఖమ్మంపట్టణంలో రోడ్లు నిర్మానుష్యంగా మారాయి. కొబ్బరిబొండాలు జ్యూస్‌స్టాల్స్ లస్సీ వంటి శీతలపానీయాల షాపుల వద్ద జనం రద్దీ కనిపించింది. ఎండల తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉండడంతో ప్రజలు భయపడుతున్నారు. ఈవడగాల్పులకు తోడు అక్కడక్కడ గాలిదుమారాలు బీభత్సం సృష్టిస్తున్నాయి.

ఇంటర్‌లో పెరిగిన ఉత్తీర్ణత

(5వ పేజీ తరువాయి)

విద్యార్థులకుగాను 1388(61.61శాతం) ఉత్తీర్ణత సాధించగా, ద్వితీయ సంవత్సరంలో 2043 మంది విద్యార్థులకుగాను 1439(70.44 శాతం) మంది ఉత్తీర్ణత సాధించారు.

భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో విద్యార్థులు మొదటి సంవత్సరంలో 65.96 శాతం, రెండో సంవత్సరంలో 65.65శాతం ఉత్తీర్ణత సాధించారు. ఫస్ట్, సెకండ్ ఇయర్ ఫలితాల్లో బాలుర కంటే బాలికలే ఎక్కువ ఉత్తీర్ణత శాతం సాధించారు. ఈ విద్యాసంవత్సరంలో భద్రాద్రికొత్తగూడెం జిల్లా 9వ స్థానంలో నిలిచింది.

ఈ యేడాదే అత్యధికం...

ఖమ్మం జిల్లాలో గడిచిన ఐదేళ్ల కాలంలో ఈ యేడాదే నమోదైన ఉత్తీర్ణత శాతం అత్యధికంగా ఉంది. 2020 నుంచి ఇంటర్మీడియట్ ఫలితాలను పరిశీలిస్తే ఈ యేడాది జనరల్, ఒకేషనల్ కోర్సుల్లోనూ ఖమ్మం జిల్లా విద్యార్థులు అత్యధిక ఉత్తీర్ణత సాధించారు. 2020లో జనరల్ విభాగంలో ప్రథమ సంవత్సరంలో 66 శాతం, 2022లో 69 శాతం, 2023లో 67 శాతం, 2024లో 63.84 శాతం ఉత్తీర్ణత సాధించగా... ఈ యేడాది ఏకంగా 71.15 శాతం ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరంలో 2020లో 68శాతం, 2022లో 71 శాతం, 2023లో 74 శాతం, 2024లో 74.20 శాతం ఉత్తీర్ణత సాధించగా.. ఈయేడాది 77.60 శాతం ఉత్తీర్ణత సాధించారు.

గురుకుల్లాల్లో ఫలితాలు...

ఖమ్మం జిల్లాలో గిరిజన గురుకుల కళాశాలల్లో ప్రథమ సంవత్సరంలో 69.86శాతం, ద్వితీయ సంవత్సరంలో 79.92 శాతం)త్తీర్ణత సాధించారు. ఎస్సీ గురుకులాల్లో ప్రథమ సంవత్సరంలో 76.68, ద్వితీయ సంవత్సరంలో 99.06శాతం ఉత్తీర్ణత సాధించారు. కాగా సోషల్ వెల్ఫేర్ కళాశాలల్లో నేలకొండపల్లి బాలికల కళాశాల విద్యార్థిని పి. ధనలక్ష్మీ ఎంపీసీ విభాగంలో రాష్ట్రస్థాయిలో ద్వితీయస్థానం దక్కించుకుంది.

భద్రాద్రిలో ఇంటర్ రెండో సంవత్సరంలో

మొత్తం 72.43శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. బాలికలు 79.73శాతం, బాలురు 62.51శాతం ఉత్తీర్ణత శాతం సాధించారు. మొత్తం 8,866మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా వీరిలో 6,422మంది ఉత్తీర్ణులు అయ్యారు. బాలికలు 5,107మంది విదార్థునులకు గాను 4,072మంది పాసయ్యారు. బాలురు 3759మొత్తం మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా వీరిలో 2350మంది ఉత్తీర్ణులు అయ్యారు.

ఒకేషనల్ రెండవ సంవత్సరంలో..

మొత్తం 1,787మంది పరీక్షలకు హా జరుకాగా.. 1,377మంది విద్యార్థులు పాసై 77.06 శాతం ఉత్తీర్ణత సాధించారు. బాలురు 763 మంది పరీక్షలు రాయగా 495మంది పాసై 64.88 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. బాలికలు 1,024మంది పరీక్షలు రాయగా 882 మంది పాసై 86.13శాతం మంది ఉత్తీర్ణత సాధించారు.

ఇంటర్ మొదటి సంవత్సరంలో...

మొత్తం 62.44శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. బాలికలు 70.94శాతం, బాలురు 50.72 శాతం ఉత్తీర్ణత శాతం సాధించారు. మొత్తం 9254మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా వీరిలో 5779మంది ఉత్తీర్ణులు అయ్యారు. బాలికలు 5366మంది విదార్థునులకు గాను 3807మంది పాసయ్యారు.

ఒకేషనల్‌లో మొదటి సంవత్సరంలో...

మొత్తం 62.04శాతం ఉత్తీర్ణత శాతం సాధించారు. వీరిలో 46.74బాలురు శాతం పాసవగా.. బాలికలు 73.2శాతం ఉత్తీర్ణులు అయ్యారు. .

లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలి: పొంగులేటి

ఖమ్మం కలెక్టరేట్/కొత్తగూడెం, ఏప్రిల్ 22(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం మొదటి విడత లబ్ధిదారుల ఎంపికను అధికారులు పారదర్శకంగా పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. హైదరాబాద్ సచివాలయం నుంచి రాష్ట్ర సీఎస్ శాంతి కుమారి, పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, హౌసింగ్ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ గౌతమ్ లతో కలిసి ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి పై కలెక్టర్లతో పొంగులేటి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం నుంచి కలెక్టర్లు ముజమిల్‌ఖాన్, జితేష్ వి.పాటిల్ ఖమ్మ, భద్రాద్రి అదనపు కలెక్టర్లు శ్రీజ, పి. శ్రీనివాసరెడ్డి, డి. వేణుగోపాల్ పాల్గొన్నారు.

కార్పొరేషన్‌గా కొత్తగూడెం

● గెజిట్ జారీ చేసిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

కొత్తగూడెం/కల్లూరు, ఏప్రిల్ 22(ఆంధ్రజ్యోతి): భద్రాద్రి-కొత్తగూడెం జిల్లా కేంద్రమైన కొత్తగూడెం, పాల్వంచ మున్సిపాలిటీలతో పాటు సుజాతనగర్ మండల పరిధిలోని కోమటిపల్లి, నిమ్మలగూడెం, మంగపేట, నాయకులగూడెం, సుజాతనగర్, నర్సింహసాగర్, లక్ష్మీదేవిపల్లి గ్రామ పంచాయతీలను కలుపుతూ కొత్తగూడెం కార్పొరేషన్ ఏర్పాటు ప్రక్రియ పూర్తయ్యింది. కొత్తగూడేన్ని కార్పొరేషన్‌గా ఏర్పాటు చేస్తూ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ మంగళవారం గెజిట్ జారీ చేశారు.

ఖమ్మం జిల్లాలోని కల్లూరు మేజర్ పంచాయతీ మునిసిపాలిటీగా మారింది. ఈ మేరకు బుధవారం రాష్ట్ర ప్రభుత్వం నుంచి గెజిట్ నోటిఫికేషన్ విడుదలైంది. గత అసెంబ్లీ సమావేశాల్లో కల్లూరు పంచాయతీని మునిసిపాలిటీగా చేస్తూ బిల్లును ఆమోదించారు.

గంజాయి చాక్లెట్ల అమ్మకం

ఖమ్మం సంక్షేమవిభాగం, ఏప్రిల్ 22(ఆంధ్రజ్యోతి): ఆధునిక కాలానికి తగిన విధంగా గంజాయి అక్రమ వ్యాపారులు తమ వ్యాపార విధానాలను మార్చుకుంటున్నారు. గతంలో పచ్చి గంజాయి నుంచి ఎండు గంజాయి వరకు తరలించారు. అయితే ఎప్పటికప్పుడు ఎక్సైజ్‌శాఖ, పోలీసులు నిందితుల్ని పట్టుకోవటంతో గంజాయి వ్యాపారులు వ్యాపార విధానాలను మార్పులు చేశారు. గంజాయి ముద్దలను అందమైన చాక్లెట్ల ప్యాకెట్లుగా ఏర్పాటు చేస్తున్నారు. ఎవ్వరికి అంతపట్టకుండా ఇతర రాష్ట్రాల నుంచి ఖమ్మం జిల్లాకు తెప్పించి మారుమూల గ్రామాల్లోను గంజాయి చాక్లెట్లు అమ్ముతున్నారు. ఈ క్రమంలో మంగళవారం ఖమ్మం రెండో పట్టణ ఎక్సైజ్ సీఐ బి. చంద్రమోహన్ ఆధ్వర్యంలో గుర్రాలపాడు ప్రాంతంలో బానోత్ హరియ ఇంట్లో తనిఖీలు చేపట్టారు. 5.880 గ్రాముల 26ప్యాకెట్లు గంజాయి చాక్లెట్లు లభించాయి. నిందితుడ్ని అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టగా ఒడిసా నుంచి రైలు ద్వారా గుర్తు తెలియని వ్యక్తులు ఎండు గంజాయి చాక్లెట్లు తనకు విక్రయించినట్లు నిందితుడు తెలిపారు. తనిఖీల్లో ఇన్‌స్పెక్టర్ నరేందర్, సిబ్బంది సురేందర్‌కుమార్, ఎస్కే మౌలంకర్, బి. గురుప్రసాద్, బి. నర్సింహా, బి. భద్రమ్మ పాల్గొన్నారు. ఎండు గంజాయి చాక్లెట్లు విషయం ఖమ్మంలో సంచలనంగా మారింది.

ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

(5వ పేజీ తరువాయి)

రైస్‌మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావుతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. అనంతరం బైక్‌పై ప్రయాణించి ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు.

రైతుల ధాన్యంలో నాణ్యతాప్రమాణాలు పరిశీలించి పూర్తిస్థాయిలో కొనుగోలు చేయాలని కలెక్టర్ సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో నిర్వహణ రిజిస్టర్లు, ధాన్యం తేమశాతం, గన్నీసంచుల వివరాలను పరిశీలించారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో బోర్డు ఏర్పాటుచేసి టార్పాలిన్ పట్టాలు, గన్నీసంచులు ఎన్ని ఉన్నాయో ప్రదర్శించాలని సూచించారు. ఈ సందర్భంగా రైతులు పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. తేమశాతం తక్కువ వచ్చినా తూకం వేయడం లేదని, లోడ్లు ఎత్తడం లేదని, తాలు పేరుతో ఐదుశాతం కోత విధిస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. నాణ్యమైన ధాన్యానికి కూడా కోతలు విధించాలని ప్రయత్నిస్తే ఆయా మిల్లర్ల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని కలెక్టర్ హెచ్చరించారు. కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, తహసీల్దార్ సునీత ఎల్జిబెత్, ఏవో వేణు, ఆర్‌ఐ వహీదాబేగం, రైతులు పాల్గొన్నారు.

భూ భారతితో భూ సమస్యలు పరిష్కారం: ఎమ్మెల్యే, కలెక్టర్

అన్నపురెడ్డిపల్లి, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి): నూతనంగా వచ్చిన భూభారతి చట్టంతో భూయజమానులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు సత్వరమే పరిష్కారం అవుతుందని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. మంగళవారం అన్నపురెడ్డిపల్లిలో భూభారతి చట్టంపై అవగాహన సదస్సు జరిగింది. ఈసమావేశంలో ఇరువురు మాట్లాడుతూ ధరణి చట్టం అమలులో ఉన్న సమయంలో చిన్న సమస్యలకు కోర్టు మెట్లు ఎక్కాల్సి ఉందన్నారు. ఈ పరిణామాలతో భూయజమానులు పడుతున్న ఇబ్బందులు గుర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వం ధరణి స్థానంలో భూ భారతి తీసుకువచ్చిందన్నారు. ఈ కొత్త చట్టం ద్వార అధికారుల స్థాయిలోనే అనేక సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు

ఇంటర్ ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ



విద్యార్థిని హాసినికి నగదు అవార్డుతో అభినందిస్తున్న సింగరేణి కళాశాల సిబ్బంది

» సత్తా చాటిన ప్రైవేట్ విద్యార్థులు

కొత్తగూడెం అర్బన్, ఏప్రిల్ 22(ఆంధ్రజ్యోతి): ఇంటర్మీడియట్ ఫలితాల్లో సింగరేణి మహిళా కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. మంగళవారం ఇంటర్ ఫలితాల్లో మొత్తం 648మంది విద్యార్థినులు పరీక్షలకు హజరుకాగా.. 497మంది పాసై 76.69 శాతంగా ఉత్తీర్ణత సాదించింది. మొదటి సంవత్సరంలో 349 మంది విద్యార్థినీలు పరీక్షలు రాయగా.. 255మంది పాసై 73.07శాతం ఉత్తీర్ణత సాదించారు. సెకండియర్‌లో 299 మంది విద్యార్థినులు పరీక్షలు రాయగా.. 242మంది పాసై 80.94శాతం ఉత్తీర్ణత సాదించారు. సింగరేణి కళాశాలలో చదువుతూ ఎంపీసీలో 992 మార్కులతో కాలేజ్ టాపర్‌గా నిలిచిన మెరుగు హాసినీ, జూనియర్ విభాగంలో సోనాలీ బజాజ్ (ఏంఈసీ) 487, యస్‌కే. అర్షియా పర్హత్ 489(హెచ్‌ఈసీ)లను సింగరేణి సెక్రటరీ గుండా. శ్రీనివాస్, కరస్పాండెంట్ కే. సునీల లు అభినందించారు.

కేజీబీవి కళాశాల బాలికల ప్రతిభ

జూలూరుపాడు,(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాలలో జూలూరుపాడులోని కస్తూర్బా గాంధీ బాలికల కళాశాల విద్యార్థినులు ప్రతిభను కనబరిచారు. ద్వితీయ సంవత్సరంలో 30 మంది బాలికలు పరీక్షలు రాయగా 23 మంది ఉత్తీర్ణత పొంది 77 శాతం ఫలితాలను సాధించారు. ప్రథమ సంవత్సరంలో 24 మంది బాలికలు పరీక్షలు రాయగా 9 మంది ఉత్తీర్ణులయ్యారు. బాలికలను కళాశాల ప్రత్యేక అధికారి పద్మజ, ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

వీకేడీవీఎస్ఆర్ విద్యార్థుల ప్రతిభ

అశ్వారావుపేట రూరల్, (ఆంధ్రజ్యోతి): ఇంటర్ ఫలితాల్లో అశ్వారావుపేటలోని వీకేడీవీఎస్ఆర్ కళాశాల విద్యార్థులు ప్రతిభను చాటారు. ఎంపీసీలో జమ్మిగూడెం గ్రామానికి చెందిన లక్కుదాసు సంధ్య 993 మార్కులు, శీమకుర్తి అన్విత 992, వర అంజలి, దండి లావణ్య 990 మార్కులు సాధించారు. బైపీసీలో పమిడి వర్షిణి 993 మార్కులు, లొల్ల సుమశ్రీ 989 మార్కులు సాధించారు. మొదటి సంవత్సరం ఫలితాల్లో ఎంపీసీలో తోట గీతాంజలి 466 మార్కులు, బైపీసీలో మట్టే శుభశ్రీ నిష్మిత 440 మార్కులకు గాను 436 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో తమ ప్రతిభను చాటారు. విద్యార్థినిలను కళాశాల ప్రిన్సిపాల్ శేషుబాబు, అభినందించారు.

ప్రభుత్వ విద్యార్థుల ప్రతిభ

అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 22(ఆంధ్రజ్యోతి): ఇంటర్ ఫలితాల్లో అశ్వారావుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు అంతంత మాత్రం ఫలితాలు సాధించగా ముస్లిం మైనారిటి కళాశాల విద్యార్థినిలు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరంలో 48మందికి 25మంది, రెండవ సంవత్సరంలో 51మందికి 21మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. విద్యార్థులను ప్రిన్సిపాల్ సంగీత, అధ్యాపకులు అభినందించారు.

అశ్వాపురంలో 81శాతం ఉత్తీర్ణత

అశ్వాపురం (ఆంధ్రజ్యోతి): ఇంటర్ ఫలితాల్లో అశ్వాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 81శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ద్వితీయ సంవత్సరం పరీక్షల్లో 79 మందివిద్యార్థులు పరీక్షలకు హజరుకాగా 64 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ద్వితీయ సంవత్సరం బైపీసీ విభాగంలో కళాశాలకు చెందిన చిన్మయ్ అనేవిద్యార్థి 969 మార్కులు సాధించి ప్రథమస్థానంలో నిలిచాడు. ఎంపీసీ విభాగంలో మానస 919 మార్కులు, లిఖిత 913 మార్కులు సాధించారు. మొదటి సంవత్సరం పరీక్షలకు మొత్తం 74మంది విద్యార్థులు పరీక్షలకు హజరుకాగా 30మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. బైపీసీ విభాగంలో బొమ్మగాని శిరీష 407/440 మార్కులు సాధించి ప్రథమ స్థానం పొందింది. ఎంపీసీ విభాగంలో ఓంకరిణి 410/470 మార్కులు సాధించింది. విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ శేషుబాబు అభినందించారు.

ఇంటర్‌లో మిశ్రమ ఫలితాలు

దుమ్ముగూడెం (ఆంధ్రజ్యోతి):దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంటర్ ఫలితాల్లో ప్రథమ సంవత్సర విద్యార్థులు 47 శాతం, ద్వితీయ సంవత్సర విద్యార్థులు 70.13 శాతం ఉత్తీర్ణులయ్యారు. సెకండియర్ ఫలితాల్లో కళాశాల టాపర్‌గా గుంటక విద్యాసిని(ఎంపీసీ) 954 మార్కులు సాధించగా, 932 మార్కులతో గుంటక కీర్తన రెండో స్థానంలో నిలిచింది. మొదటి సంవత్సర ఫలితాల్లో సిద్ది సింధు 422 మార్కులతో కళాశాల టాపర్‌గా నిలవగా, తెల్లం వైష్ణవి 380 మార్కులతో రెండోస్థానం సాధించింది. ప్రిన్సిపల్ సీహెచ్ కృష్ణవేణి అధ్యాపకులు విద్యార్థులను అభినందించారు.

ప్రతిభ చాటిన ప్రభుత్వ విద్యార్థులు

చంద్రుగొండ/ అన్నపురెడ్డిపల్లి (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి మండల పరిధిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు అత్యంత ప్రతిభ చాటారు. చంద్రుగొండ కస్తూర్బా గాంధీ కళాశాలకు చెందిన మొదటి సంవత్సరం విద్యార్థులు 94 శాతం, రెండవ సంవత్సరం విద్యార్థులు 95 శాతం ఉతీర్ణత సాధించారు. అదేవిధంగా అన్నపురెడ్డిపల్లి మండల పరిధిలోని కస్తూర్బా గాంధీ, గురుకులం కళాశాలలోని విద్యార్థులు అత్యధికంగా ఉతీర్ణత సాధించారు.

ఇల్లెందు టౌన్, (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. మొదటి సంవత్సరం సీఈసీలో ఎస్‌కే. రఫీ 378, ఎండి. రజ్మ 278మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం సీఈసీలో కే. శ్రీలక్ష్మి 908, వం శీ 653 మార్కులు సాధించారు. ప్రిన్సిపాల్ రామలింగేశ్వరరావు, అధ్యాపకులు హర్షం వ్యక్తం చేశారు.

ములకలపల్లి..

ఇంటర్ ఫలితాల్లో గురుకుల కళాశాల విద్యార్థులు ప్రతిభ సాధించారు. బైపీసీలో 100శాతం, ఎంపీసీలో 92శాతం ఉత్తీర్ణులయ్యారు. ద్వితీయ సంవత్సరం బైపీసీలో ఎన్. నవ్య శ్రీ 960 మార్కులు, ఎంపీసీలో కే. కావ్య 922, ఎం. జ్యోతి కృష్ణకుమారి 922మార్కులు సాధించగా మొదటి సంవత్సరం బైపీసీలో జి. నీలిమా 378, సీహెచ్. శ్రావ్య 445 మార్కులు సాధించారు. విద్యార్థులు ఉత్తీర్ణత సాధిచడం పట్ల కళాశాల ప్రిన్సిపల్ జి. సునిత హర్షం వెలిబుచ్చారు.

పినపాకలో..

పినపాక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు పలువురు మార్కులు సాధించినప్పటికి ఉత్తీర్ణత శాతం తగ్గిపోయింది. మొదటి సంవ్తసరం 57మందికి 26మంది ఉత్తీర్ణత సాధించారు.. ద్వితీయ సంవ్తసరం 73మంది పరీక్షలు రాయగా 39మంది ఉత్తీర్ణులయ్యారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీ విద్యార్థులు వర్షిత్, మౌనిక 433, 422 మార్కులు సాధించారు.

ఇంటర్ ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ

ఆళ్లపల్లి/గుండాల (ఆంధ్రజ్యోతి) ఇంటర్ ఫలితాల్లో ఆళ్లపల్లి, గుండాల మండలాల్లో విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. ఆళ్లపల్లి కస్తూర్బాలో ఇంటర్ సెకండ్ ఇయర్‌లో 100శాతం విజయ సాధించగా, ఫస్ట్ ఇయర్‌లో 31 మందికి 21 మంది విద్యార్థులు విజయం సాధించారు. అక్షర కళాశాలలో ఫస్ట్ ఇయర్‌లో మైలావరపు లహరి అత్యధిక మార్కులు సాధించింది. గుండాల మండలంలో ప్రభుత్వ కళశాలలో ఇంటర్‌లో 85 శాతం ఉత్తీర్ణత సాధించారు. కస్తూరిభాలో ఇంటర్ ఫస్ట్, సెకండ్ ఇయర్‌లో 100శాతం విజయం సాధించారు. వివేకవర్ధినిలో ఫస్ట్ఇయర్ 50శాతం, సెకండ్ ఇయర్ 62 శాతం విజయం సాధించారు.

చుంచుపల్లి విద్యార్థుల ప్రతిభ

చుంచుపల్లి,(ఆంధ్రజ్యోతి): ఇంటర్ ఫలితాలలో చుంచుపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించారు. జనరల్ విభాగంలో ద్వితీయ సంవత్సరం ఎంపీసీ ఫ్లిూ్యాద్యార్థి బి.శ్వేతశ్రీ 936, ప్రథమ సంవత్సరం జనరల్ విభాగంలో కె.మేఘన-మొదటి ఏడాది ఎంపీసీలో 423 సాధించింది.

శ్రీవిద్య కృష్ణవేణి విద్యార్థుల ప్రతిభ

మణుగూరు, (ఆంధ్రజ్యోతి): ఇంటర్ ఫలితాల్లో మణుగూరు పట్టణంలోని శ్రీవిద్య కృష్ణవేణి జూనియర్ కాలేజి విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించి తమ ప్రతిభను చాటారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో ఆర్ త్రిశాంత్ ఎంపీసీలో 989 మార్కులు సాధించారు. ఇక ప్రథమ సంవత్సరంలో వి లక్ష్మి శ్రీదివ్య 466, జే హాసిని ఎంసీ 466 సీహెచ్ దర్శిని 465 మార్కులు సాధించారు. టి దేవిశ్రీ స్టేట్ మూడో ర్యాంకు, జీ పల్లవి బైసీపీ 433 మార్కులు సాధించారు. కళాశాల కరస్పాండెంట్ పుచ్చకాయల శంకర్, డైరక్టర్లు సారంగపాణి, ప్రిన్సిపల్ పెద్ది నాగేశ్వరరావులు తెలిపారు. మంగళవారం ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందలు తెలిపారు.

ప్రభుత్వ కాలేజిలో తగ్గిన ఫలితాలు

ఇది ఇలా ఉండగా మణుగూరు ప్రభుత్వ జూనియర్ కాలేజిలో ఆశించినంత ఫలితాలు కన్పించలేదు. ప్రథమ సంవత్సరంలో 116 మందకి 36 మంది విద్యార్థులు పాస్ అయ్యారు. ద్వితీయ సంవత్సరంలో 116 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 38 మంది విద్యార్థులు పాస్ అయ్యారు.

మెరిసిన పేదింటి విద్యార్థులు

భద్రాచలం,(ఆంధ్రజ్యోతి): లక్షల రూపాయలు పోసి చదువుకునే స్తోమత లేని వారు చదివే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివిన పేద విద్యార్థులు పలువురు 90 శాతంపైగా మార్కులు సాధించారు భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో జి.హేమంత్ ఎంపీసీలో 936, డి.నవ్యశ్రీ హెచ్‌ఈసీలో 917, పి.యమున బైపీసీలో 903, రమ్యశ్రీ సీఈసీలో 890 మార్కులు సాధించారు. అలాగే ఒకేషనల్ విభాగం ఏఈటీలో జగదీష్ 965, ఎంఎల్‌టీలో ఎం.దీపిక 930, ఈటీ ఎం.సన్న 926, ఆఫీసు అసిస్టెంటు కోర్సులో 887 మార్కులు సాధించారు. విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ హెచ్ వెంకటేశ్వర్లు అభినందించారు. అలాగే ఫెయిలైన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తామని పేర్కొన్నారు.

కేజీబీవీ విద్యార్థినుల ప్రతిభ

కరకగూడెం, (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం విడుదల చేసిన ఇంటర్ ఫలితాల్లో మండలంలోని కస్తూర్బా గాంధీ పాఠశాల విద్యార్థిలు ప్రతిభ చాటారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో 84.85% ఉత్తీర్ణత సాధించారు. రెండో సంవత్సరం 60% ఉత్తీర్ణత సాధించారు.

ఇంటర్ ఫలితాల్లో ఉత్తీర్ణులకు కలెక్టర్ శుభాకాంక్షలు



కొత్తగూడెం అర్బన్, (ఆంధ్రజ్యోతి): ఇంటర్ వార్షిక ఫలితాలు విడుదల అయిన సందర్భంగా కలెక్టర్ జితేష్ విపాటిల్‌ను డీఐఈవో హెచ్. వెంకటేశ్వరరావు, అధికారులు మంగళవారం కలిసి ఉత్తీర్ణత ప్రగతిని వివరించి, జిల్లా మొదటి ఏడాదిలో 65.96శాతం, రెండవ ఏడాదిలో 65.65శాతంతో రాష్ట్రంలో 9వ స్థానంలో నిలిచిందని తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ.. ఉత్తీర్ణులైన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ.. పరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థులు నిరాశ చెందవద్దని, జీవితంలో ఇలాంటి ఫెయిల్యూర్స్ గుణపాఠాలు నేర్పుతుందని.... దీంతో ఉన్నత శిఖరాలు అదిరోహించవచ్చునన్నారు. త్వరలో జరగబోయే అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు రాసి ఉత్తీర్ణులు కావాలని అకాక్షించారు.

'శ్రీనలంద' విజయకేతనం..



విద్యార్థులతో శ్రీనలంద కళాశాల యాజమాన్యం

కొత్తగూడెం అర్బన్, ఏప్రిల్ 22(ఆంధ్రజ్యోతి): ఇంటర్ వార్షిక ఫలితాల్లో శ్రీనలంద విద్యార్థులు స్టేట్ టాప్ మార్కులతో జిల్లాలో అత్యధిక మార్కులు స్కోర్ చేశారు. కళాశాల ఛైర్మన్ ఎమ్.వీ. చౌదరి మాట్లాడుతూ.. జూనియర్ ఇంటర్‌లో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, ఏంఈసీ విభాగాల్లో రాష్ట్ర స్థాయి టాప్ మార్కులతో జిల్లాలో అత్యుత్తమ ఫలితాలు సాధించడం శ్రీనలంద అకాడ మిక్ ప్రోగామ్ విశిష్టతగా పేర్కొన్నారు. శ్రీనలంద జూనియర్ కళాశాలలో.. ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో టి. ప్రవళిక 467, పి. పవన్ శంకర్, ఉత్కర్ష్, ఇస్లావత్ నాగరాజు, డి. యశశ్వినిలు 466 మార్కులతో, పి. సాయి మధుమిత, 465 మార్కులతో పాటు 460మార్కులకు పైగా 28మంది విద్యార్థులు సాదించారని, బైపీసీ విభాగంలో...తన్నీరు మైత్రి 436,బి. విసీల435, వి. చేతన లక్ష్మి, ఎమ్. సహస్రలు 434మార్కులతో పాటు 425కి పైగా 9మంది విద్యార్థులు సాదించారని, ఏంఈసీలో... గ్రంధి. రంగా లహరి 487, కొమ్మి. సుమన్ 465, భూమిక మక్కడ్450, సీఈసీ విభాగంలో... భూక్యా. ఖుషిత 485, చల్లా. వాసవి 441మార్కులతో టాపర్స్‌గా నిలిచారన్నారు. సెకండియర్‌లో ఎంపీసీ విభాగంలో లిక్కి విశ్రుత్ 994, గొడుగు. గ్రీష్మ 993, అర్. ప్రసన్న లక్ష్మి 991, భూక్యా. స్నేహ 990, షేక్ రుబీనా 990మార్కులతో పాటు 980మార్కులకు పైగా 14మంది విద్యార్థులు సాదించారని, సీనియర్ బైపీసీలో టి. ఝూన్సీ993, భావన శ్రీ లక్ష్మి, ఎమ్. శ్రీ వత్సల 991, ఎండీ. మహినూర్, బి. ఉష శ్రీ, ఎమ్. జోగేందర్ లు 987, ఎస్. భార్గవి 985 మార్కులతో పాటు 980 మార్కులకు పైగా 12మంది విద్యార్థులు సాదించారన్నారు.

అత్యదిక మార్కులు సాదించిన విద్యార్థులను, తల్లిదండ్రులను కళాశాల ఛైర్మన్ ఎమ్.వీ. చౌదరి, సీఈవో ఎం. చైతన్య కృష్ణ అభినందించారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్స్‌పాల్ ఐవీ. మల్లికార్జునరావు, కళాశాల అధ్యాపక బృందం, అధ్యాపకేతర సిబ్బం ది, విద్యార్థులు పాల్గొన్నారు.

సత్తాచాటిన 'న్యూ లిటిల్‌ఫ్లవర్స్'



విద్యార్థులతో న్యూ లిటిల్‌ఫ్లవర్ కళాశాల యాజమాన్యం

భద్రాచలం, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థలలో సంచలన ఫలితాలు నమోదు అయ్యాయి. ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులు చరిత్ర సృష్టించి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని కనివిని ఎరుగని మార్కులను సాధించారు. ఎంపీసీ విభాగంలో ఎండి తబస్సుమ్ 993, జి.జ్యోత్న ప్రియ 993, కొవ్వూరి జాహ్నవి ప్రియ 991 మార్కులు సాధించి చరిత్ర సృష్టించగా బి. మోక్షిత అదే విధంగా బైపీసీ విభాగంలో బి.గ్లోరీ 992 మార్కులతో సంచలనాలను సృష్టించగా మొదటి సంవత్సరం ఫలితాలలో సైతం లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులు భువన్‌శ్రీ 468, ఎంపీసీ విభాగంలో రాష్ట్రస్థాయిలో ర్యాంకును కైవసం చేసుకోగా బైపీసీ విద్యార్థిని బిట్ల హాసిని 438 మార్కులతో రాష్ట్రాస్థాయి మొదటి ర్యాంకును కైవసం చేసుకున్నారు. అనుభవం కలిగిన ఉత్తమ ఉపాధ్యాయులతో విద్యాబోధనను అందించడమే కాకుండా ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ చూపడం వల్లనే రాష్ట్రంలోనే అత్యుత్తమ ఫలితాలను లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థల విద్యార్థులు సాధించగలిగారని ఆ సంస్థల డైరెక్టర్లు అయిన మాగంటి శ్రీనివాస వరప్రసాద్, మాగంటి రమేష్‌బాబులు స్పష్టం చేశారు.

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కనివిని ఎరుగని స్థాయిలో మార్కులు సాధించిన లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థలను పలువురు విద్యావేత్తలు, మేదావులు అభినందిస్తున్నారు.

పోలీసు పహారాలో పెద్దమ్మతల్లి పాలక మండలి ప్రమాణస్వీకారం

» ఒంటిపై కిరోసిన్ పోసుకున్న యువకులు » అడ్డుకున్న పోలీసులు

పాల్వంచ రూరల్, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ప్రాచూర్యం పొందిన పెద్దమ్మతల్లి దేవస్థానం పాలక మండలి ప్రమాణ స్వీకార కార్యక్రమం మంగళవారం పోలీసు పహారా మధ్య నిర్వహించారు. పాల్వంచ మండలం కేపీ జగన్నాధపురంలోని పెద్దమ్మతల్లి ఆలయం పాలక మండలి ప్రమాణస్వీకారం మూడు నెలలుగా వాయిదాలు పడుతూ వస్తోంది. పాలకమండలి నియామకంపై డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి పొంగులేటి వర్గీయుల మధ్య పోటీ నెలకొంది. తొలుత భట్టి వర్గీయులు పాలకమండలి నియామకపత్రాన్ని తెచ్చుకున్నారు. ఆ తర్వాత పొంగులేటి వర్గీయులు అధిష్ఠానం వద్దకు వెళ్లి భట్టి వర్గీయుల కమిటీ నియామకాన్ని రద్దు చేయించి దేవాదాయశాఖ నుంచి వీరు ఉత్తర్వులు తెచ్చుకున్నారు. అయితే ఈ పాలకమండలి కమిటీలో స్థానికులకు అవకాశం లేకపోవడంతో ఆందోళనలు చేపట్టారు. గత నెల 26న పాలకమండలి ప్రమాణస్వీకారానికి ఏర్పాట్లు చేయగా స్థానికులు అడ్డుకోవడంతో వాయిదా పడింది. అయితే సమయం ముగుస్తుండటంతో మంగళవారం పోలీసు బందోబస్తు మధ్య ప్రమాణస్వీకారానికి ఏర్పాట్లు చేశారు. అయినా స్థానిక కేశవాపురం, జగన్నాధపురం గ్రామాలకు చెందినవారు కమిటీ ప్రమాణస్వీకారం చేయకుండా అడ్డుకునేందుకు ప్రయత్నించారు. స్థానికులను లోపలికి రానివ్వకుండా భారికేడ్లను ఏర్పాటుచేసినా మహిళలు భీష్మించుకుని కూర్చున్నారు. పోలీసులు మహిళలను అదుపులోకి తీసుకుని పాల్వంచ పోలీస్టేషన్‌కు తరలించారు.

కిరోసిన్ పోసుకున్న యువకులు

పాలకమండలి ప్రమాణ స్వీకారాన్ని ఆపాలని, స్థానికులకు పాలక మండలిలో అవకాశం కల్పించాలని డిమాండ్ చేస్తూ బండి విజయ్, రమేష్ అనే యువకులు దేవస్థానం పక్క నుంచి వచ్చి ఒంటిపై కిరోసిన్ పోసుకున్నారు. వెంటనే స్పందించిన పోలీసులు సదరు యువకులను అడ్డుకున్నారు. యువకులు ఒంటిపై కిరోసిన్ పోసుకోవడంతో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది.

పాలక మండలి ప్రమాణస్వీకారం..

పెద్దమ్మతల్లి పాలకమండలి ప్రమాణ స్వీకారం మంగళవారం దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ నాగేశ్వరరావు, ఈవో రజనికుమారి ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం జరిగింది. 13మంది సభ్యులతో కమిటీని వెల్లడించారు. దేవస్థానం ఛైర్మన్‌గా బాలినేని నాగేశ్వరరావు, సభ్యులు అధికారికంగా ప్రమాణస్వీకారం చేయించారు.

'సెయింట్‌పాల్స్' విద్యార్థికి రాష్ట్రస్థాయి ర్యాంకు

భద్రాచలం, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి): ఇంటర్ ఫలితాల్లో భద్రాచలం సెయింట్ పాల్స్ జూనియర్ కళాశాల విద్యార్థి ఎంపీసీలో గ్రూప్‌లో 470 మార్కులకు 467 మార్కులతో రాష్ట్రస్థాయిలో ద్వితీయస్థానం సాధించినట్లు కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ కె.అబ్రహం, ప్రధానోపాధ్యాయురాలు డాక్టర్ కె.రాధామంజరి తెలిపారు. అనంతరం కళాశాల డైరెక్టర్లు ఎస్.రాజేష్, డాక్టర్ కె.ఆలీనా శాంతిలు విద్యార్థి, తల్లిదండ్రులైన రమణారావు, స్వప్నలకు శుభాకాంక్షలు తెలిపారు.

కాగా కాలేజి టాపర్లుగా ద్వితీయ సంవత్సరం బి రేవంత్ ఎంపీసీ 861, బైపీసీలో751 టి బాగ్యలక్ష్మి, సీఈసీలో 842 జ.వసు నిలిచారు.

పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

కరకగూడెం, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి): మండలంలోని భట్టుపల్లి పంచాయతీ లక్ష్మింపురం గ్రామానికి చెందిన తాళ్ల మురళి(60) అనే వ్యక్తి పురుగుల మందు తాగి మృతి సంఘటన సోమవారం రాత్రి జరిగింది. మంగళవారం కరకగూడెం ఎస్ఐ వీవీ నాగేశ్వరావు తెలిపిన వివరాల ప్రకారం.. మురళి అనే వ్యక్తి మద్యానికి బానిసై కుటుంబ కలహాలతో సోమవారం పురుగుల మందు తాగాడు. కుటుంబ సభ్యులు గమనించి కరకగూడెం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స అనంతరం 108లో మణుగూ రు ప్రభుత్వ వైద్యశాలకు తరలించా రు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడు కుమారుడు వెంకటేశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్న ఎస్ఐ తెలిపారు.

మొండికుంటలో చోరీ

అశ్వాపురం, ఏప్రిల్ 22(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని మొండికుంట గ్రామానికి చెందిన బాణాల సుభద్ర అనే మహిళ ఇంట్లో మంగళవారం తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. వివరాలిలా ఉన్నాయి. సుభద్ర ఇంట్లో లేని సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు ఇంటి తాళాలు పగులగొట్టి ఇంట్లోకి ప్రవేశించి బీరువా తాళాలు సైతం పగులకొట్టి బీరువాలో ఉన్న నాలుగు తులాల బంగారు ఆభరణాలు, రూ.20వేల నగదును పట్టుకెళ్లారు. ఉదయం ఇంటికి వచ్చిన సుభద్ర ఇంటితాళాలు పగులగొట్టి ఉండటాన్ని గమనించి ఇంట్లోకి వెళ్లి చూడగా చోరీ జరిగినట్లు నిర్ధారించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. అశ్వాపురం ఎస్ఐ తిరుపతిరావు ఆధ్వర్యంలో క్లూసుటీం సంఘటనా స్థలాన్ని సందర్శించి చోరీకి పాల్పడిన వ్యక్తుల వేలిముద్రలను సేకరించారు. బాధితురాలి పిర్యాధుమేరకు అశ్వాపురం సీఐ అశోక్‌రెడ్డి పర్యవేక్షణలో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఐటీడీఏ గురుకులాల్లో మిశ్రమ ఫలితాలు

భద్రాచలం, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర వ్యాప్తంగా మంగళవారం ప్రకటించిన ఇంటర్ ప్రథమ ద్వితీయ సంవత్సరంలో ఐటీడీఏ పరిధిలోని గురుకుల కళాశాలల్లో మిశ్రమ ఫలితాలు వచ్చాయి. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 21 గురుకులాలు, స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సీకి చెందిన 1,237 మంది బాలురు, బాలికలు పరీక్షలు రాయగా 1,015 మంది ఉత్తీర్ణత సాధించారు.

2024లో ఐటీడీఏ పరిధిలోని గురుకులాల్లో 83.27 శాతం ఫలితాలు రాగా 2025లో 82.05 శాతం ఫలితాలు వచ్చాయి. ఇదిలా ఉండగా ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో గుండాల బాలుర యూఆర్‌జేసీలో 30 మంది విద్యార్థులకు 30 మంది ఉత్తీర్ణత సాధించారు. 2024లో, 2025లో ఇక్కడ వందశాతం ఫలితాలు రావడం విశేషం.

గత ఏడాది మీద ఒక్క శాతం ఫలితాలు తగ్గాయి. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 19 కళాశాలలకు చెందిన 1,319 మంది బాల బాలికలు పరీక్షలు రాయగా 948 మంది ఉత్తీర్ణత సాధించారు. 2024లో 70.62 శాతం ఉత్తీర్ణత సాధించగా 2025లో 71.87 శాతం ఉత్తీర్ణత సాధించారు.

గుండాల ప్రథమం.. సింగరేణి అథమం

ఇంటర్ ఫలితాల్లో భద్రాచలం ఐటీడీఏ పరిధిలోని 21 గురుకులాలు, స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సీలో గుండాల బాలుర యుఆర్‌జేసీలో పరీక్షలకు హాజరైన 30 మంది ఉత్తీర్ణత సాధించారు. దీంతో వందశాతం ఫలితాలు రాగా గుండాల ఆర్‌జేసీ బాలుర కళాశాలలో 76 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 75 మంది ఉత్తీర్ణత సాధించారు. దీంతో 98.68 శాతం ఫలితాలు వచ్చాయి. ఇదిలా ఉండగా సింగరేణి బాలుర యూఆర్‌జేసీలో 26 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు తొమ్మిది మంది ఉత్తీర్ణత సాధించారు. దీంతో 34.62 శాతం ఫలితాలతో చివరిస్థానంలో సిం గరేణి నిలిచింది. తిరుమలాయపాలెం యూఆర్‌జేసీ నుంచి 41 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 19 మంది ఉత్తీర్ణత సాధించారు. దీంతో 46.34 శాతంతో చివరి నుంచి రెండోస్థానంలో తిరుమలాయపాలెం నిలిచింది.

టాపర్ ఆర్.సంతోష్

ఖమ్మం రీజియన్ పరిధిలో కిన్నెరసాని డ్యాంసైట్ కాలేజీ ఆఫ్ ఎక్సలెన్సీకి చెందిన ఆర్.సంతోష్ ఎంపీసీలో 986 మార్కులు సాధించి రీజియన్ టాపర్‌గా నిలిచారు. సుదిమళ్ల ఆర్‌జేసీకి చెందిన జి.ప్రవీణ 984, దమ్మపేట సీఈవోకి చెందిన ఎస్.ఉదయ్ 984 ద్వితీయ స్థానంలో నిలిచారు. బైపీసీలో వైరా యుఆర్‌జేసీకి చెందిన బి.లేఖన 984, కిన్నెరసాని డ్యాంసైట్ సీవోఈకి చెందిన ఎం.సేవ 974, అన్నపురెడ్డిపల్లి యుఆర్‌జేసీకి చెందిన బి.శ్రీనిధి సీఈసీలో 979 మార్కులు సాధించారు.